Ranga Rao
30/8/71

గ.డా. రంగారావు

"దేవతా మూర్తి"

సుజనశ్రీ

మైత్రా కళ్ళు చికిలించుకుని ముందుకు చూశాడు.

చుట్టూ ఎటు చూసినా అంతం కనిపించని ఇసుక ఎడారి కనుపిస్తూ ఉన్నది. ఇప్పటికే తన అనుచరులు ముగ్గురూ దాహానికీ, ఎండ వేడికి అల్లాడిపోతున్నారు. ఏం చేయాలో తోచటంలేదు మైత్రాకు.

రాజస్థాన్‌లోని జైపూర్‌లో హోలీ పండుగ రోజున పెద్ద వేడుక జరుగుతుంది. అప్పుడు మహావీరుని విగ్రహానికి అపూర్వమైన తొమ్మిది వజ్రాలను అలంకరిస్తారు. అవి మాజీ మహారాజుకి చెందినవి. అతడు చనిపోతూ వాటిని మహాదేవుని ఆలయానికి అర్పించాడు.

బాస్ మాటల ప్రకారం ఆ వజ్రాలకు అమెరికాలో

కోటి రూపాయల విలువ లభిస్తుంది. అందుకే బాస్ ఎన్నో పథకాలు వేసి, శ్రమకు ఓర్చి తమను పంపాడు.

మైత్రాతోబాటుగా మరో ముగ్గురు అనుచరుల్ని కిషన్, నరేన్, అరుణ్ కుమారులను తోడిచ్చి పంపాడు బాస్. వారంతా ఆరితేరిన ఘటాలు.

తాము వచ్చిన పని సులభంగానే నెరవేరింది. ఆ తొమ్మిది వజ్రాలూ తమ పరమైనవి.

తన కోటు లోపల జేబుల్లో లెదర్ తిత్తిలో తొమ్మిది వజ్రాలు, భద్రపరచబడి ఉన్నాయి.

"దాహం! దాహం!" అనరిచాడు నరేన్.

తిరుగు ప్రయాణంలో నలుగురూ నాలుగు తిత్తులతో నీళ్ళు తెచ్చుకున్నారు. తమ ప్రయాణం నాలుగుగంటల సేపు పట్టవలసిందే! కానీ మధ్యలో ఇసుక తుఫాను ఎదురైంది. దాన్ని దూరంనుంచే పసిగట్టి, మరో దిక్కుగా ఒంటెల్ని పరుగెత్తించారు.

ఇసుకతుఫాను బారినుంచి తప్పించుకోగలిగారు కానీ, మార్గం తప్పిపోయారు. ఎంతదూరం ప్రయాణించినా దరీ, దోవ కనుపించటంలేదు.

తమ వెంట తెచ్చుకున్న నీళ్ళు అయిపోయినయ్. అందరికీ నాలుకలు పిడచగట్టుకు పోతున్నయ్. ఈ ఎడారిలోనే తాము సమాధి అయ్యేలా వున్నారు.

"మైత్రా! నరేన్ పడిపోయాడు!" వెనకగా వస్తున్న కుమార్ కేక వేశాడు.

మైత్రా వెనక్కు తిరిగిచూశాడు. నరేన్ ఒంటెమీద నుంచి క్రింద పడిపోయాడు. దాహంతో పిడచగట్టుకు పోయిన అతడి నోరు తెరుచుకునే వుంది. కళ్ళు తెరుచుకుని ఉండగానే అతడి ప్రాణాలు అనంతవాయువుల్లో

కలిసిపోయాయి. ఆకలికీ,దప్పికకూ అతడు బలైపోయాడు. అతడిని ఆ ఎడారిలో పూడ్చేసి, తిరిగి బయలుదేరారు ఒంటెలమీద.

2

"అదుగో మిలటరీ విమానాశ్రయం!" అనరిచాడు మైత్రా.

మిగతా ఇద్దరూ అటుకేసి చూశారు.

దూరంగా ఖర్జూరపు చెట్ల గుంపులో ఒయాసిస్ కన బడింది. దాని ప్రక్కనే మిలిటరీ ఎయిరోడ్రోమ్ ఉంది. నాలుగైదు చిన్నసైజు విమానాలు ఆగి ఉన్నయ్.

ఒంటెలమీదనుంచి దిగారు ముగ్గురూ. ఆయుధాలూ, అమ్మ్యూనిషన్ ఉన్న తోలు సంచుల్ని భుజాన వేసు కున్నారు.

మైత్రా సరికొత్త రకమైన తెల్లని పోలిథిన్ సూట్ని వేసుకున్నాడు. చూడటానికది రెయిన్ కోటులాగుంటుంది. కానీ అది బుల్లెట్ ప్రూఫ్ పోలీథిన్‌తో తయారు చేయ బడినది. మెషిన్‌గన్ బుల్లెట్స్ సైతం దాన్ని ఛేదించ లేవు. బాస్ అమెరికా వెళ్ళినపుడు, ఆ సూట్ని రహ స్యంగా కొని తెచ్చాడు.

బైనాక్యులర్స్‌తో విమానాశ్రయాన్ని క్షుణ్ణంగా పరిశీ లించి చూశారు. రన్ వేని శుభ్రం చేస్తున్నవారితో గూడ కలిపి పదిమందికన్న లేరు.

"కిషన్! నీవు దారితప్పిన ప్రయాణికుడిలా ఒంటరిగా వెళ్ళు! అందర్నీ ఆకట్టుకొని మాట్లాడుతుండు! వెనుకనుంచి మేం వాళ్ళని ఎటాక్ చేస్తాం. అదే సమయానికి నీవూ, నీ పిస్తోలు తీసి టపటప వాళ్ళని కాల్చెయ్!" మైత్రా ఆజ్ఞ జారీ చేశాడు.

కిషన్ సరేనని తలూపాడు. నెమ్మదిగా అడుగులు వేసుకుంటూ విమానాశ్రయం వేపుగా నడిచాడు.

మరో వైపుగా ప్రయాణించి ప్రాకారం వెనుకకు చేరుకున్నారు మైత్రా, అరుణ్‌కుమార్‌లు.

కిషన్ సైనికుల దృష్టిలో పడగానే, సైనికులు కొందరు తుపాకులు గురిచూపుతూ అతడ్ని చుట్టుముట్టారు.

కిషన్ దాహం అన్నట్టుగా సైగ చేశాడు. ఓ సైనికుడు నీళ్ళు తెచ్చి అందించాడు. కిషన్ ఆత్రంగా త్రాగేశాడు. ఇంకా కావాలన్నట్టు అడిగాడు.

సరిగా అదే టైమ్‌లో మెషిన్‌గన్ ప్రేలింది.

సిపాయిలు ప్రమాదాన్ని పసిగట్టేలోపలే ఒక ప్రక్క నుంచి అరుణ్, మరో ప్రక్క నుంచి మైత్రా, ఇద్దరి చేతుల్లోని మెషిన్‌గన్స్ ప్రేలుళ్ళకు సిపాయీలు క్షణాల్లో పిట్టల్లా రాలిపోయారు.

మైత్రా, అరుణ్, కిషన్‌ల ఆనందానికి అంతులేదు.

ఉన్నట్టుండి. కిషన్ "అమ్మా!" అంటూ చేతిని గుండెల దగ్గరుంచుకున్నాడు. చూస్తూండగానే క్రింద పడిపోయాడు. అతడి చేయి రక్తంతో తడిసిపోయింది.

చాటున పొంచి ఉండి, ఎవరో సిపాయి కాల్చాడు. ఆ దెబ్బకు కిషన్‌సింగ్ మరణించాడు.

అరుణ్ ఎడమచేయి జేబులోకి వెళ్ళింది. మరుక్షణంలో హ్యాండ్ గ్రెనేడ్‌ని తీసి, కాల్పులు జరిపిన సిపాయి దాక్కున్న చోట విసిరాడు.

"హా!" అంటూ సిపాయి ఆ ప్రేలుడులో ఎగిరి ఇవతల పడిపోయాడు. అతడి శరీరం ముక్కలు ముక్కలయి పోయింది.

మైత్రా మరోసారి అంతటా కలయజూశాడు. ఇంక ఎవరూ మిగిలినట్లు లేరు అనుకున్నాడు.

"అరుణ్! ఎందుకైనా మంచిది! నీవొకసారి అంతటా చూసిరా! ఈలోపల నేను ప్లేన్‌ని చెక్ చేసి, రెడీ చేస్తాను," అన్నాడు మైత్రా.

"అలానే బాస్!" అంటూ, చేతిలోని మెషిన్‌గన్‌ని పొజిషన్‌లో ఉంచుకుని ముందుకు నడిచాడు అరుణ్ అతి జాగ్రత్తగా, అన్నివేపులా పొంచి పొంచి చూస్తూ.

ఈలోపల మైత్రా విమానాల్ని చూశాడు. నాలుగింటిలో ఒకటి మాత్రమే ప్రయాణానికి సిద్ధం చేయబడి ఉంది. పెట్రోల్ చెక్ చేసుకుని, పైలట్ సీట్‌లోకి ఎక్కి కూర్చున్నాడు. తలకు హెల్మెట్ తొడుక్కున్నాడు. అతడి పెదవులమీద చిరునవ్వు వెలిసింది.

కోటి రూపాయిల విలువగల వజ్రాలు తన జేబులో అతి పదిలంగా ఉన్నయ్. వాటిని బాస్‌కి అప్పజెప్పితే "సెభాష్" అని వీపు చరుస్తాడు. ఒక లక్ష రూపాయలు తన మొహాన కొడతాదేమో!

అలాంటి సన్మానాలకూ, పొగడ్తలకు పొంగిపోయే రోజులు వెనుకబడిపోయినయ్. తనవలన బాస్ అంచెలంచెలుగా, ఒక్కొక్క మెట్టు ఎక్కి, ఎంత ఉన్నతస్థాయికి చేరుకుంటున్నాడో తనకూ, బాస్‌కీ, ఆ దేవుడికీ మాత్రమే తెలుసు.

ఎల్లకాలమూ తను బాస్ మోచేతిక్రింది నీళ్ళు త్రాగాల్సిందేనా? అవకాశమూ, అదృష్టమూ కలసి వస్తే, తనే బాస్ ఎందుకు కాకూడదూ? ఈ ఆలోచన అతడి మెదడుని ఎన్నాళ్ళనుంచో తొలుస్తూ ఉన్నది.

తన వెంట వచ్చిన ముగ్గురిలో ఒకడ్ని ఎడారి బలి తీసుకుంది. మరొకడ్ని ఇక్కడి సంఘర్షణ బలిగొంది. ఇక మరొక్కడు మిగిలిపోయాడు.

అరుణ్ అన్నివేపులా వెదికి వెనక్కి తిరిగి వస్తున్నాడు.

విమానంలోంచి మైత్రా మెషీన్‌గన్‌ని గురిపెట్టి కాల్చాడు అరుణ్‌ని. ఈ ఫీల్డులో హత్యలు చేస్తేగాని పెద్దవాళ్ళవలేరు. అరుణ్ పెద్దగా అరుస్తూ కుప్పలా కూలి పోయాడు.

ఆ తర్వాత విమానం ఇంజన్ను స్టార్ట్ చేశాడు. రన్‌వే మీద పరుగెత్తి గాలిలోకి లేచింది.

'ఈనాటినుంచీ నేను కోటీశ్వరుడ్ని. టు హెల్ విత్ బాస్! ఈ వజ్రాలతో మైత్రా పరారయ్యాడని తెలిసిన తక్షణం బాస్‌కి గుండె ఆగినా ఆగవచ్చు!' అనుకుని మరోసారి ఆనందించాడు మైత్రా!

3

విమానం అరేబియా సముద్రం మీదుగా ఎగురుతోంది.

వాచీవంక చూసుకున్నాడు మైత్రా. అప్పుడే తను బయలుదేరి గంటపైనే అయింది.

ఆకాశంలో మబ్బులు క్రమ్ముకుంటున్నయ్. గాలి వేగాన్ని పుంజుకుంటోంది.

క్రింద ఎక్కడా భూభాగం కనుపించటంలేదు. ఎటు చూసినా సముద్రమే!

మైత్రా జేబులోంచి మ్యాప్‌ని లాగి, దాన్ని తెరిచాడు. కొంత రిస్క్ తీసుకుని, ముందుకు పోగలిగితే, లక్ష దీవులు వస్తయ్. తను ఏదో దీవిలో దిగవచ్చు. అడవులూ, ఆటవికులూ ఉన్న దీవులయితే ఇంకా మంచిది!

ఎటూ బాస్ తనకోసం తప్పకుండా వెదికిస్తాడు. నాగరిక ప్రపంచంలో అయితే, ఎక్కడున్నా వెదికి పట్టు కుంటాడు.

కనుక ఆటవికుల మధ్యలో తను అజ్ఞాతంగా గడప గలిగితే, కొంతకాలం గడిచాక బాస్ తనపై ఆశ వదలు కుంటాడు. అప్పుడు తను మరో దేశం పారిపోయి, తన దగ్గరున్న వజ్రాల్ని సొమ్ము చేసుకొని హాయిగా బ్రతక వచ్చు.

మేఘావృతమైన గగనతలంలో విమానం పయనిస్తు న్నది. గాలి ఉధృతానికి విమానం అటూ ఇటూ ఊగుతూ పోతోంది.

నల్లని కారు మబ్బులు చీల్చుకుంటూ కళ్ళు మిరుమిట్లు గొలిపే మెరుపులు మెరుస్తున్నయ్ ఉండి, ఉండి!

విమానంలోంచి క్రిందకు చూశాడు మైత్రా. చిన్న చిన్న దీవులు వేగంగా వెనక్కుపోతున్నాయ్. చాలా దీవుల్లో దీపకాంతి గూడ కానరావటం లేదు.

మైత్రా ఒంటికి వేడి తగిలింది. ఆశ్చర్యపోతూ వెనక్కు తిరిగి చూశాడు. విమానం వెనుకభాగంలో మంటలు ప్రజ్వరిల్లుతున్నయ్. అవి ఎలా వచ్చాయో అర్థంకాలేదు అతడికి. అయినా ప్రమాద కారణాన్ని విచారించే వ్యవధి అసలే లేదు. విమానం ఏదో దీవిమీదుగా ఎగురుతోంది.

వీపుకి కట్టుకున్న పారాఛూట్ కిట్ ని మరోసారి తడిమి చూసుకున్నాడు మైత్రా. క్రింద చెట్ల గుబుర్లలో కాగడా వెలుగు మాత్రం మసక మసకగా కనబడు తోంది. ప్లేన్ డోర్ తెరుచుకుని క్రిందకు దూకేశాడు మైత్రా.

ప్యారాఛూట్ తెరుచుకుని, మైత్రా క్రిందకు దిగి

పోతున్నాడు. విమానం అంతటా మంటలు అలము కున్నయ్. మండుతున్న అగ్నిగోళంలా వెళ్ళి సముద్రంలో పడిపోయింది.

చెట్లకు తగులుకుని దెబ్బలు తగలకుండా జాగ్రత్త పడుతూ తప్పుకుంటూ క్రిందకు దిగుతున్నాడు మైత్రా.

మైత్రా ఓ ఎత్తయిన బండమీద దిగబడ్డాడు.

చుట్టూ పరిసరాలు చూస్తూనే అతడు దిగ్భ్రాంతి చెందాడు.

అతడికి ప్రక్కన కొద్ది దూరంలో పెద్ద విగ్రహం ఉంది. దాని ఆకృతినిబట్టి అది బహుశా ఏ కొండదేవరదో అయి ఉండాలనుకున్నాడు.

చుట్టూరా కాలభైరవుల్లా, నల్లని రూపాలతో ఆటవి కులు నిలబడి తనవంకే ఆశ్చర్యంగా చూస్తున్నారు.కొందరి చేతుల్లో కాగడాలు వెలుగుతున్నయ్. మరికొందరి చేతుల్లో తప్పెట్లున్నాయ్.

బహుశా కొండదేవరకు తప్పెట్లూ తాళాలతో కొలు వులు చేస్తూ ఉండాలి అనుకున్నాడు మైత్రా.తన రాకతో వాళ్ళు దిగ్భ్రాంతి పొంది, చేష్టలుడిగి నిలబడిపోయారు కాబోలు! ఆటవిక స్త్రీలు మొలకు ఏదో ఎండిన ఆకుల్ని చుట్టుకున్నారు. వక్షోజాలమీద ఎటువంటి అచ్ఛాదనా లేదు.

ఎవరిదో కీచుగొంతు మారుమ్రోగింది ఆ నిశ్శబ్దాన్ని చీలుస్తూ. ఆటవిక యువకులు విల్లంబులు ఎక్కుబెట్టి బాణాలు వదిలారు.

4

మైత్రా తనవైపు మృత్యుదేవత కోరల్లాగ దూసుకు వస్తున్న బాణాల్ని చూడగానే, అక్కడ్నుంచి క్రిందికి

దూకి పారిపోవాలనుకున్నాడు.

అంతలోనే అతడికి స్ఫురణకు వచ్చింది. తన శరీరం మీదున్న సూట్ బుల్లెట్ ప్రూఫుదనీ, తలకు అదే రకమైన గాజు శిరస్త్రాణం ఉందనీ, అందువలన ఆటవికుల బాణాల వలన తనకేం ప్రమాదం జరగదనీ గుర్తుకు తెచ్చుకుని, అలాగే నిలబడిపోయాడు.

నలుగురు ఆటవికులు నాలుగు బాణాలు వదిలారు. రెండు బాణాలు గమ్యం తప్పి, మైత్రాను దూసుకుంటూ వెళ్ళిపోయాయి. మరో రెండు బాణాలు ఒకటి బొడ్డు క్రిందుగానూ, మరొకటి ఎడమ రొమ్ముమీద వచ్చి తగిలినయ్.

బుల్లెట్ ప్రూఫ్ సూట్‌లో ఉండటంవలన, బాణాలు అతడి డ్రెస్‌కి ఢీకొని క్రింద పడిపోయాయి.

గంభీరంగా నలుగురివంకా కోపంగా చూశాడు మైత్రా. జేబులోంచి సైలెన్సర్‌ని బయటకు లాగాడు.

ఆటవికుల్లో కలకలం రేగింది.

"నేను చెప్పలా? అతడు మనిషి కాదని! ఏ దేవలోకం లోంచో వచ్చివుంటాడు!" ఎవరో గొణుక్కుంటున్నట్టుగానే పైకి అన్నాడు.

"కాకపోతే మన 'శరవేగం'గాడి బాణానికి కూడా చావకుండా ఉండగలరా ఇంకా?"

ఆటవికుల నాయకుడు చేతులు పైకెత్తి మైత్రా ముందుకు వచ్చాడు. దండంపెడుతూ, సాష్టాంగపడ్డాడు. అతడితోపాటు మిగతా అందరూ సాగిలపడ్డారు.

"మహాప్రభో! మీరు ఏ లోకంనుంచి వస్తున్నారో తెలియని మా మూర్ఖులు మీపై బాణాలువేసి అపచారం

చేశారు. వాళ్ళని క్షమించమని వేడుకుంటున్నాను!" అన్నాడు నాయకుడు.

"మీ బాణాల ప్రభావం చూపించారుగదా? నా వజ్రాయుధం తడాఖా చూద్దురుగానీ! మీలో ఎవరి ప్రాణాల్ని తీయమంటారో మీరే తేల్చి చెప్పండి!" మైత్రా కోపంగా అరిచాడు.

అతడి కోపానికి గజగజలాడిపోయారు ఆటవికులు. ఆ గుంపులోంచి ఆడవాళ్ళూ, యువతులూ ముందుకు వచ్చారు.

"ఓ దేవతామూర్తీ! మా వాళ్ళను కాపాడండి!" అని ఏకకంఠంతో అరిచారు.

మైత్రా క్షణాల్లో పరిస్థితి అర్థంచేసుకున్నాడు. ఆ అమాయకులు తనను దేవతామూర్తిగా భావిస్తున్నారు. కానీ ఈమాత్రానికే తను లొంగిపోయినట్టు కనబడితే తను వాళ్ళకు లోకువయిపోతాడు.

"అలా వీల్లేదు. నా వజ్రాయుధం బయటకు వచ్చిందంటే రక్తం చవిచూడవలసిందే! పోనీ మనిషి కాకపోతే ఏదైనా జంతువో, మృగమో!" అంటూ అంతటా కలయజూశాడు మైత్రా.

ఒక ప్రక్కగా మేక కనుపించింది. "అడ్డం తొలగండి! ఆ మేకను హతం చేస్తాను!" అంటూ సైలెన్సర్‌ని అటుగా గురిపెట్టాడు.

ఆటవికులు అంతా ఒక ప్రక్కకు తప్పుకున్నారు.

మైత్రా మేకను షూట్ చేశాడు. గిలగిల తన్నుకుంటూ రక్తపుమడుగుల్లో పడిపోయింది మేక.

ఆటవికులంతా మరోసారి అతడిముందు మోకరిల్లారు.

"అయ్యా! తమరే లోకంనుంచి వస్తున్నారు? స్వర్గం నుంచా? కైలాసంనుంచా?" నాయకుడు మళ్ళీ అడిగాడు.

"గంధర్వలోకంనుంచి! ఇంద్రసభలో నృత్యంచేసే ఒక గంధర్వకన్యతో నేను సుఖిస్తూ కాలం గడుపుతున్నాను. నా పొందులో ఆమె సర్వాన్ని మరిచిపోయింది. ఇంద్రుడి సభలో నృత్యం చేయవలసిన సమయాన్ని గూడ విస్మరించింది.

ఈ విషయం గమనించి, ఇంద్రుడు నాకు శాపమిచ్చాడు, మానవలోకంలో కొంతకాలం గడిపి రమ్మని. అందుకే నేను నేరుగా గంధర్వలోకంనుంచీ ఇక్కడకు దిగాను."

"అయ్యా! మీరిక్కడకు రావడం మా పుణ్యం. మా ఆతిథ్యాన్ని స్వీకరించండి" అన్నాడు వాళ్ళ నాయకుడు.

5

ఆ గూడెంలో రెండతస్తుల మట్టిమిద్దె అదొక్కటే! బహుశా అది నాయకుడిదై ఉండాలనుకున్నాడు మైత్రా. దానిని క్షణాలలో శుభ్రపరచి అతడికి ఏర్పాటు చేశాడు.

ఆటవికుల నాయకుడు కొద్దిగా ముందుకు వచ్చాడు. "మీ చర్మం ఎంతో నున్నగా, స్ఫటికంలా అందంగా ఉంది. ఒకసారి దాన్ని తాకిచూడాలని ఆతృతగా ఉంది" అన్నాడు.

మైత్రా పెద్ద పెట్టున నవ్వాడు. "అలాగే తాకిచూడు నాయకుడా!"

నాయకుడు అతడ్ని సమీపించాడు. కుడిచేయి ముందుకు జాపి మైత్రా శరీరానికున్న బుల్లెట్ ప్రూఫ్ సూట్‌ని తాకిచూశాడు. నున్నగా ఉన్న ఆ కృత్రిమ చర్మాన్ని తాకి త్రాచుపాముని ముట్టుకున్నంత బెదురుతో ధడాలున

చేతిని వెనక్కు లాక్కున్నాడు మళ్ళీ.

తృప్తిగా, చిరునవ్వుతో వెనక్కు వెళ్ళాడు నాయకుడు.

ఠీవిగా అడుగులు వేసుకుంటూ ముందుకు నడిచాడు మైత్రా.

"ఇక మీరంతా వెళ్ళిపోండి. ఎవరైనా నన్ను కలుసుకోవాలంటే గుమ్మంమీద రెండుసార్లు తట్టండి. నేను రమ్మనేవరకూ ఎవరూ లోపలకు రాగూడదు."

నాయకుడు తలూపాడు.

"నా కోసం ప్రత్యేకంగా ఇందాక నేను కాల్చి చంపిన మేకను వండి తీసుకురండి! పోతే, నాకు పరిచర్యలు చేయటానికి ప్రాయంలో ఉన్న యువతి కావాలి! స్వర్గంలో అప్సరసలతో గడపటానికి అలవాటుపడ్డ వాళ్ళం! తోడుగా స్త్రీ లేనిదే ఉండలేము" అంటూ మైత్రా అక్కడున్న యువతుల సమూహంలోకి చూశాడు. పదిహేడేళ్ళ ప్రాయంలో ఉన్న ఒక యువతిని వేలెత్తి చూపించాడు.

జుట్టు నెరిసిన ఒక వ్యక్తి ముందుకు వచ్చాడు.

"అయ్యా, గంధర్వుడుగారూ! ఆమె మా అమ్మాయే! ఈ నెలలోనే ఆమెకు వివాహం నిశ్చయమయింది. పైగా మాలో వ్యభిచారమన్నది చాలా పెద్ద తప్పు!" అన్నాడు అతడు.

"పెళ్ళి నిశ్చయమైతేనేం? లక్షణంగా చేసుకోమను! ఆమెను నేను అనుభవించినంత మాత్రాన, వివాహం ఎందుకు ఆగిపోవాలి! అది వ్యభిచరించటం క్రిందకు వస్తుందనే భయం అక్కరలేదు. ఎందుకంటే, నేను మానవమాత్రుడ్ని కాదు గనుక! మీ మానవుల ఆచారాలు మా దేవతలకు వర్తించవు! తెలిసిందా!" మైత్రా గద్దించి

పలికేసరికి, ఆ వ్యక్తి కిక్కురుమనలేదు.

"ఇదుగో అమ్మాయీ! నీవు నా మందిరానికి వెళ్ళి అన్నీ సిద్ధం చేయి! వెంటనే వెళ్ళు! నా ఆజ్ఞ ధిక్కరిస్తే, ఆ మేక గతే పడుతుంది ఎవరికైనా?" అన్నాడు మైత్రా వలుందాగా.

అతడి మాటకు ఎవరూ ఎదురు పలుకలేదు. ఆటవికుల నాయకుడు ఆ యువతివంక చూసి, వెళ్ళమన్నట్టు సైగ చేశాడు. ఆటవిక యువతి బెదురుతూ లోపలకు వెళ్ళింది.

మైత్రా లోపలకు వెళ్ళి తలుపులు మూసుకున్నాడు. బయట అందరూ వెళ్ళిపోతూన్న అడుగుల చప్పుడు వినిపించింది.

ఎత్తయిన మిద్దె అవటంవలన గాలి బాగా వస్తూన్నది. మబ్బులు విడిపోయి, చంద్రుడు బైటకు వస్తూన్నాడు.

ఆటవిక యువతి బెదురుతూ ఒక ప్రక్కగా నిలబడింది. ఆమెను తినేసేలా చూస్తూ, చిరునవ్వుతో ఆమెను సమీపించాడు.

"అలా బెదిరిపోతావెందుకు? దేవతలతో సంపర్కం అంటే మాటలా? ఆ అవకాశం నీకే వచ్చిందంటే, నీవెంతో పుణ్యం చేసుకుని ఉండాలి!" అంటూ ఆమె చుట్టూ చేతులువేసి కౌగిట్లోకి తీసుకున్నాడు మైత్రా.

ఆ యువతిలో భక్తికన్న భయం ఎక్కువగా ఉంది. అతడి వద్దనున్న ఆయుధం శక్తివంతమైనది. కాదంటే తనను గూడ మేకను చంపినట్టు చంపేయగలడు. అందుకే కాదనలేదు అతడ్ని.

"ఇది మాత్రం అడ్డం ఎందుకు?" అంటూ ఆమె మొలకు చుట్టి ఉన్న చిన్న వస్త్రాన్ని లాగివేశాడు మైత్రా.

మైత్రాకు మాత్రం స్త్రీదాహం అమితంగా ఉంది. సరైన ఆడదాన్ని అనుభవించి రెండు నెలలు దాటింది. ఈ వజ్రాలను దొంగిలించే పథకాన్ని తయారుచేయటంలో నిమగ్నమైపోయి, మరో సుఖానికి నోచుకోలేదు.

"స్త్రీని అనుభవించే సమయాల్లో నా దేవతాచర్మాన్ని వలిచేసి మామూలు మనిషిలా మారిపోతాను నేను!" అంటూ మైత్రా తన శిరస్త్రాణాన్ని ఊడదీశాడు. తన డ్రెస్ విప్పి భద్రంగా ఒక మూల దాచాడు. సైలన్సర్‌ని మాత్రం అందుబాటులో ఉండేలా తలగడ దగ్గరే ఉంచాడు.

"పడుకో!" అన్నాడు మైత్రా.

ఆ యువతి వెల్లకిలా పడుకుంది. భయంతో.

లేడిమీదకు దూకే పులిలా ఆమె మీదకు వాలి, ఆమెను పూర్తిగా ఆక్రమించుకున్నాడు మైత్రా.

ఒక గంట తర్వాత వేడిగా, వాసనలు వెదజల్లే మేక మాంసం పంపబడింది. అవురావురుమంటూ తిన్నాడు మైత్రా.

కడుపు నిండాక, మైత్రా మళ్ళీ ఆ యువతిని ప్రక్క మీదకు లాగాడు.

6

మైత్రా ఒళ్ళుమరిచి నిద్రపోతున్నాడు.

అతడున్న మట్టిమిద్దె క్రింద గూడెంలోని పెద్దలందరూ గుంపుగా చేరారు. ఆటవికుల మంత్రవేత్త ఊరి శివార్లలో ఉన్న దేవీ ఆలయానికి వెళ్ళాడట! ఆ వచ్చినాయన నిజంగా గంధర్వుడు అవునో, కాదో కనుక్కొని రావటానికి వెళ్ళాడట అతగాడు.

అతడి రాకకోసం ఎదురుచూస్తూ, జనం అంతా గంధర్వుడు విడిసిన మిద్దె క్రిందభాగంలో సమావేశమైనారు. మంత్రవేత్త వయసు మళ్ళినవాడు. దేవీ గుడికి వెళ్ళి రావాలంటే ఆరుమైళ్ళు నడవాలి రానూ, పోనూ! అందుకు చాలా వ్యవధి పట్టవచ్చు.

ఆటవికుల్లో చాలామంది గంధర్వుడికి ప్రార్థనలు చేయసాగారు మనసులోనే. కొందరు పంటలు బాగా పండేలా చేయమని వేడుకుంటున్నారు. మరికొందరు తమ దీవికి శుభం కలగజేయమని కోరుతున్నారు.

ఆడపిల్లల తల్లిదండ్రులు మాత్రం "అయ్యా! గంధర్వుడుగారూ! మీరేమయినా కోరండి, మా అమ్మాయిల్ని మాత్రం అడగకండి!" అని దణ్ణాలు పెట్టుకుంటున్నారు.

ఒక మూలగా అందాల యువతి, నాయకుడి ఏకైక కుమార్తె 'జియ్యా' నిలబడి వుంది. ఆమె ప్రేమికుడు 'శరవేగం' గుంపులోనుంచి వచ్చి ఆమెను సమీపించాడు.

"జియ్యా! ఒకసారి అలా దేవతావృక్షం దగ్గరకు పోదాం రా! నీతో మాట్లాడాలి!" అన్నాడు శరవేగం.

జియ్యా చిలిపిగా చూసింది అతడివంక. "ఇప్పుడా? అక్కడికి వెళ్ళటం! మంత్రవేత్త తిరిగివచ్చే వేళయింది!" అంది.

దేవతావృక్షం చాటున ఇద్దరూ తనివిదీరా సుఖించేవారు. మళ్ళీ అందుకే పిలుస్తున్నాడు గాబోలు అనుకుంది జియ్యా. వాళ్ళిద్దరికీ ఏనాడో మనువు నిశ్చయమైపోయింది గూడా.

"అదికాదు జియ్యా! ఒక విషయం గురించి నీతో మాట్లాడాలి!"

జియ్యా అక్కడ్నుంచి కదలక తప్పలేదు. 'శరవేగం'ని అనుసరించింది.

గూడేనికి ఫర్లాంగు దూరంలో పెద్ద మఱ్ఱివృక్షం ఉంది. దాన్ని ఆటవికులు దేవతావృక్షం అని పిలుస్తారు. ఇద్దరూ ఆ చెట్టుచాటున ఒకరినొకరు ఆనుకుని కూర్చున్నారు.

"ఏమిటి నాతో మాట్లాడాల్సిన విశేషం?" అనడిగింది జియ్యా.

"అదే! నిన్న రాత్రి మన గూడెంలో జరిగిన వ్యక్తి నిజంగా దేవలోకంనుంచి వచ్చినవాడేనంటావా?" తన మనసులోని శంకను బయటపెట్టాడు.

"అలా దేవతల్ని అనుమానించరాదు!" జియ్యా భయంగా అంది.

"తప్పేముంది? మనకు పూర్తిగా తెలియనిదాన్ని అనుమానించటంలో తప్పులేదు."

"ఇంతకీ నీవనేదేమిటి? అతడు దేవుడు కాదంటావా? మనందరం చూస్తూండగానే, అతగాడు అగ్నిగోళంనుంచి ఊడిపడ్డాడు. రథంలో ఆకాశంనుంచి భూమికి దిగాడు. అతడి చేతిలోని ఆయుధాన్ని చూశావుగా! నిప్పులు గ్రక్కుతూ వచ్చి మేక ప్రాణాల్ని తీసింది. ఎంతో దూరంనుంచి అతడు మేకను సునాయాసంగా చంపాడు. అలాంటి ఆయుధాన్ని వజ్రాయుధం అని ఒప్పుకోక తప్పదు. పైగా మన ఆయుధాలు అతడిని ఏమీ చేయవాయె!"

"కానీ నాకెందుకో అతడు గంధర్వుడని ఒప్పుకో బుద్ధికావటంలేదు."

"అందుకు ఏమైనా ఆధారాలున్నాయా?"

"లేవు. కానీ నా మనసుని నేను నమ్ముతాను."

"చూడు 'శరా'! మన దీవిలో నీకు శత్రువులు జాస్తి ఉన్నారు. ఇప్పుడు కొత్తగా వచ్చిన ఆ గంధర్వుడితో గూడ విరోధం తెచ్చుకున్నావంటే, నిన్ను నేను శాశ్వతంగా కోల్పోవలసిన ప్రమాదం వస్తుంది."

"నేను చనిపోతానన్న భయం ఎప్పుడూ లేదు. కానీ నాకిదో కొత్త భయం పట్టుకున్నది!"

"ఏమిటది?"

"ఆ గంధర్వుడు మన సంతతిలోని యువతులనందర్నీ అనుభవించనిదే ఊరుకోనేట్టు లేడు. నా అందాల జియ్యా అతడి చేతుల్లో పడటాన్ని నేను ఊహించలేకుండా ఉన్నాను. అతడి కళ్ళు నీమీద పడకముందే, మనిద్దరం ఈ దీవి వదలి ఎటన్నా పోదామా జియ్యా?" శరవేగం ఆవేశంగా పలికాడు.

"అమ్మో! అలా పారిపోతే ఇంకేమన్నా ఉందా? ఆటవికుల నాయకుడి కూతురు మరో యువకుడితో పరారయిందన్న అపఖ్యాతి వస్తుంది. పైగా అలా పారిపోతే, మనిద్దరిపై వ్యభిచార నేరం మోపబడుతుంది. ఈ చుట్టుపట్ల దీవుల్లో ఎక్కడ దాక్కున్నా, వెదికి పట్టుకుని శిక్షిస్తారు మన పెద్దలు."

జియ్యా ఇంకా ఏదో చెప్పబోయింది. అంతలోనే ఆటవికుల్లో రణగొణ ధ్వని రేగింది. ఇద్దరూ అటుగా తొంగిచూశారు. మంత్రశక్తి దేవీ ఆలయాన్నుంచి తిరిగి వస్తున్నాడు.

జియ్యా ఎగిరి దూకింది ఇవతలకు. "అదుగో మంత్రాల తాత వచ్చాడు. రా పోదాం!" అంటూ లేడిలా పరుగెత్తింది.

శరవేగానికి కూడా ఆమెను అనుసరించక తప్పలేదు.

ఇద్దరూ గుంపుదగ్గరకు చేరారు. జనంలోంచి రెండు కళ్ళు మాత్రం అప్పుడే అక్కడకు చేరిన వారిద్దరి వంకా తీక్షణంగా చూస్తున్నయ్. అతడు నాయకుడి బావమరది. పేరు చక్రేణుడు.

చక్రేణుడు కురచగా ఉంటాడు. నల్లగా బలిష్ఠంగా ఉండి, ఒక కాలు అవిటి అవడంవల్ల కొంచెం కుంటుతూ నడుస్తాడు.

వాడికి తల్లీ దండ్రీ లేరు. నాయకుడి పోషణలోనే పెరుగుతున్నాడు. కానీ వాడు కుదురుగా ఒకచోట పది కాలాలపాటు ఉండే రకం కాదు. ఇతర దీవుల్లోకి తరచూ పారిపోయేవాడు. అలా ఒకసారి చక్రేణుడు వేరే దీవికి పారిపోయినప్పుడు శరవేగంతో జియ్యా మనువు నిశ్చయమైపోయింది.

ఎప్పటికైనా జియ్యా తనదవుతుందనీ, తనే ఆ దీవికి నాయకుడవుతాడనీ కలలు గంటున్నాడు చక్రేణుడు అంతదాకా. అతడి ఆశలు అడియాసలయిపోయాయి. అందమూ, అవయవాల పొందికా ఉన్న జియ్యా పరుల పాలయింది. అటు నాయకత్వమూ దక్కలేదు.

అందుకే వాడు కొన్నాళ్ళనుంచీ ఎక్కడికీ కదలకుండా దీవినే అంటిపెట్టుకొని ఉన్నాడు. ఏదైనా అవకాశం వస్తే, శరవేగంతో నిశ్చయమైన మనువుని చెడగొట్టాలని చూస్తూన్నాడు. అటు శరవేగాన్ని మట్టుపెట్టటానికైనా వెనకాడేవాడు కాదు చక్రేణుడు.

కానీ శరవేగం అంటే దీవిలో చాలమందికి అభిమానం ఉంది. శరవేగంగాడు నీతిపరుడు, గుణవంతుడు. అతడే

ఆ దీవికి నాయకుడిగా తగినవాడని దీవిలోని ప్రజల అభి ప్రాయం. అందుకే చక్రేణుడి పన్నాగాలేవీ పారలేదు.

7

మంత్రాల తాత ఉరఫ్ మంత్రవేత్త దీవి చివరలో చిన్న కొండగుట్టమీదున్న దేవీ ఆలయానికి వెళ్ళాడు.

దేవి విగ్రహం దగ్గర పుష్పాన్నుంచి అయిదు నిముషాల పాటు ప్రార్థిస్తాడు. ఈలోపల పుష్పం క్రిందకు రాలిపోతే దేవి సమాధానం వ్యతిరేకమన్నమాట! పుష్పం అలానే నిలిచిపోతే దేవి అనుజ్ఞ ఇచ్చినట్టే లెక్క!

మంత్రవేత్త అలవాటు ప్రకారం పుష్పాన్ని దేవి పాదాలవద్ద ఉంచాడు. మోకరిల్లి నమస్కరించాడు. కొద్ది క్షణాలపాటు అలాగే ఉండిపోయాడు, అతడి రాకకోసం ఎదురుచూసే ప్రజలు మెదిలారు. ఆత్రుత ఎక్కువయింది.

కళ్ళు తెరచి చూశాడు మంత్రవేత్త! పుష్పం అలానే దేవి పాదాలవద్దనే ఉంది. అదే దేవి సమ్మతి క్రింద తీసు కుని హడావిడిగా లేచాడు. నిర్ణీత గడువు కాకుండానే పైకి లేచి, గుడి బయటకు వచ్చి తలుపులు మూసేశాడు.

వడివడిగా నడుస్తూ, గూడెం చేరుకున్నాడు.

"మన అదృష్టం బాగుండబట్టే దేవలోకవాసి మన మధ్య కొంతకాలం నివసించేందుకు వచ్చాడు!" అన్నాడు మంత్రవేత్త అందరివంకా చూస్తూ. ఎవరైనా మరో విధంగా వ్యాఖ్యానిస్తారేమో అని ఎదురుచూశాడు అతడు.

"అందుకు మనం వెనుక జన్మలో ఎంతో పుణ్యం చేసి ఉండాలి!" మరో వ్యక్తి అన్నాడు,

"కాకపోతే ఈ చుట్టుపట్ల ఇన్ని దీవులుండగా, అతడు మన దీవిలోకే ఎందుకు దిగాలి?" ఇంకో వ్యక్తి గంభ

ర్వుడ్ని సమర్థించాడు.

"అతడికి ఏ లోటూ రాకుండా, ఆతిథ్యం ఇవ్వాలి మనం!" నాయకుడు గూడ అంగీకరించాడు.

అంతలో మరో ఆడగొంతు పలికింది. "ఏమిటి అదృష్టం? మనువు నిశ్చయమైన ఆడకూతుర్ని గంధర్వుడు బలిమితో అనుభవిస్తుంటే గుడ్లప్పగించి చూస్తుండడమేనా?"

"అవును! ఒక పెళ్ళికుమార్తె తల్లిదండ్రులం అడుగుతున్నాం!" ఆ యువతి తండ్రి ముందుకు వచ్చాడు.

గుంపులో ఎవరూ మాట్లాడలేదు. భయాశ్చర్యాలతో ఎవరికి వారే మౌనంగా ఉండిపోయారు. నాయకుడో, మంత్రవేత్తో ఎవరన్నా సమాధానం చెబుతారని చూస్తున్నారు.

అందరూ మౌనంగా ఉండటం గమనించిన శరవేగం నొక్కి అడిగాడు. "వాళ్ళ ప్రశ్నకు బదులిచ్చే నాథుడే లేడా?"

అప్పటికీ ఎవరూ మాట్లాడలేదు. ఈ సంగతి గంధర్వుడికి తెలిస్తే అతడు కోపంతో ఎందర్ని చంపుతాడో అని భయపడుతున్నారు.

"అయితే సమాధానం చెప్పగల ప్రశ్న అడుగుతాను సరా?" నిశ్శబ్దాన్ని చీలుస్తూ మళ్ళీ శరవేగం అన్నాడు.

"ఏమిటా ప్రశ్న?" నాయకుడు కనుబొమలు ముడిచి అడిగాడు.

"మన అతిథి నిజంగా దేవలోకం వాడేనా అని?" శరవేగం నింపాదిగా అడిగాడు. ఎనలేని స్త్రీవ్యామోహం ఉన్నవాడు దేవుడంటే అతడు నమ్మలేకపోతున్నాడు.

ప్రక్కలో త్రాచుపాము పడ్డట్టుగా ఉలిక్కిపడ్డారు అందరూ.

కొందరు తమ సంభాషణను గంధర్వుడు వింటున్నాడేమో అని భయంగా మిద్దెపైకి చూశారు.

"మెల్లగా మాట్లాడండిరా! మన గోలకు గంధర్వుడు లేచి, మన తెలివితక్కువ సంభాషణను వినగలడు!" కొందరు పెద్దలు కసిరారు.

గుంపులో అంతవరకూ మౌనంగా సంభాషణను వింటున్న చక్రేణుడు ముందుకు వచ్చాడు.

"అసలు శరవేగాన్ని ఇక్కడనుంచి పంపివేయటం మంచిది. అతడి అనుమానాలతో గంధర్వుడికి కోపం తెప్పించటం ఖాయం. ఆయన మన దీవిని బూడిదచేయటం ఖాయం!" శరవేగంపై అభియోగాన్ని బలపరచి, అతడ్ని ఇక్కడనుంచి తొలగించటానికి మంచి అదను దొరికింది చక్రేణుడికి.

ఆ గంధర్వుడి మాటకు ఈ దీవిలో ఎదురులేదు. కనుక తను ఎలాగైనా అతిడి ప్రాపకం సంపాదించి, శరవేగంపై ఉన్నవీ లేనివీ కల్పించి చెప్పి, కోపం తెప్పించితే, మరుక్షణంలోనే శరవేగం, గంధర్వుడి వజ్రాయుధం తునకకు బలి అవడం ఖాయం. దీవికి నాయకత్వం, జియ్యా వెచ్చని కౌగిలీ రెండూ లభిస్తాయి. ఒక దెబ్బకు రెండు పిట్టలు.

"అతడు దేవత అయివుండడని నా అభిప్రాయం! ఏ పిశాచమో, దయ్యమో ఈ రూపం ధరించి వచ్చిందేమో?"

ఆటవికుల్లో కొందరు అతడ్ని కొట్టడానికి ఉద్యుక్తులయారు.

నాయకుడు వాళ్ళను శాంతపరిచాడు.

"అందుకు నీకు నిదర్శనాలేమున్నాయ్ శరవేగం?" నాయకుడు ప్రశ్నించాడు.

"నా మనసు అలానే చెబుతోంది. లేదా అతడు మరో ప్రాంత మనిషి అయివుంటాడేమో! ఉత్తరదేశాల్లో మనుష్యులు మంచి వర్చస్సు, దేహచ్ఛాయ కలిగివుంటారని వినలేదూ?"

"ఇలా లేనిపోని అనుమానాల్ని సృష్టించి మా మతులు పోగొట్టకు! అతడు దేవుడు కాడని ధృవపరచే నిదర్శనం చెప్పు చూద్దాం!" మంత్రవేత్త కోపంగా అడిగాడు.

"అతడు నిజంగా గంధర్వుడు అయితే అమృతం త్రాగి ఉండాలి కదా? అలాంటివాడికి ఆకలిదప్పులవుతాయా?"

"ఓరి పిచ్చివాడా! ఇదా నీ చచ్చుప్రశ్న. దేవతలు మానవ లోకంలోకి వచ్చినప్పుడు అచ్చం మనుష్యులులాగే ప్రవర్తిస్తారు. మనలాగే తిని, త్రాగి నిద్రిస్తారు. మనిషిగా మారినపుడు మనిషిలాగే ఉండాలి కదా?" ఆటవిక వృద్ధుడొకడు బదులు చెప్పాడు.

మిగతావాళ్ళు వృద్ధుడ్ని బలపరిచారు.

"గంధర్వుడికి గూడా స్త్రీని అనుభవించాలనే వ్యామోహం ఎందుకుంటుంది?" శరవేగం మళ్ళీ అడిగాడు.

"దేవలోకంలో దేవతాస్త్రీలతో ఎల్లప్పుడూ సుఖిస్తుంటారు వాళ్ళు. అందువల్లనే అతడు ఇక్కడకు రాగానే, అపరంకన్న స్త్రీనే ఎంచుకున్నాడు" మంత్రవేత్త మళ్ళీ చెప్పాడు.

"బాగానే ఉంది మీ అభిప్రాయం! ఇవాళ ఒక యువతీ, రేపు మరో యువతీ, ఇలా దీవిలోని స్త్రీలనంతా అతడు అనుభవిస్తుంటే మనం చూస్తూ ఊరుకోవలసిందేనా? మన నియమాలూ, కట్టుబాట్లూ మంటగలపాల్సిం

దేనా?" శరవేగం ఆవేశంతో అన్నాడు. అతడి దృష్టిలో జియ్యా శీలత్వమే తారాడుతోంది.

"గంధర్వుదే చెప్పలా? మానవుల నియమాలు దేవతలకు వర్తించవని?" గుంపు చివరలో వున్న వ్యక్తి అరిచాడు.

"ఈ శరవేగంగాడే మన దీవికి చేటు తెచ్చేలా ఉన్నాడు" అని ఒక వృద్ధుడు కోపంగా అన్నాడు.

"మనలో మనం అనుమానాల్ని నివృత్తి చేసుకోవడంలో తప్పులేదు. అలానే ఇప్పుడూనూ! కొద్ది రోజులు శరవేగానికి గడువు ఇద్దాం! అప్పటికీ అతడూ గంధర్వుడు దేవుడు కాడని ఋజువు చేయలేకపోతే అతడ్ని మన ఆచారప్రకారం శిక్షించవలసివస్తుంది" అన్నాడు నాయకుడు అందరినీ శాంతపరుస్తూ.

నాయకుడి మాటకు అందరూ కట్టుబడ్డారు.

అంతలో గంధర్వుడు నిద్రలేచాడన్న వార్త రావటంతో అక్కడ్నుంచి అందరూ ఎటు వాళ్ళటు వెళ్ళిపోయారు.

నాయకుడూ, మంత్రవేత్తా గంధర్వుడ్ని చూసేందుకు మిద్దె ఎక్కారు.

"నేను ముందే చెప్పానా? నీ మూర్ఖపు ప్రశ్నలకు విసిగి మన ప్రజలే నిన్ను హతమార్చి ఉండేవాళ్ళు, గంధర్వుడి దాకా నీ విషయం పోకమునుపే!" జియ్యా కసిగా అంది శరవేగం వంక చూస్తూ.

శరవేగం అదోలా నవ్వాడు. "ఈ శరవేగం ఒంటరిగా చావడు. తనతో కొందర్ని చంపుతాడు. లేదా ఈ జియ్యా కోసం ప్రాణత్యాగం చేస్తాడు."

"ఓయబ్బో! మాలావు పీరుడొచ్చాడు!" అంటూ జియ్యా తన ఇంటివేపు పరుగెత్తింది.

8

తమ కుమార్తెలు గంధర్వుడి దృష్టిలో పడకుండా ఉండాలని వాళ్ళని బయట తిరగనీయడంలేదు, ఆడపిల్లల తల్లిదండ్రులు. ఇంట్లోంచి బయటకు కదిలేందుకు వీల్లేకుండా కట్టడిచేశారు. దాంతో జియ్యా శరవేగాన్ని కలుసుకోవటానికి వీల్లేకపోయింది.

ఎత్తయిన దిబ్బమీద కూర్చున్నాడు శరవేగం. అతడి కెదురుగా జియ్యా ఇల్లు ఉంది. ఏ కిటికీలోనుంచి అయినా ఆమె చిరునవ్వు కనబడుతుందేమో అని ఆరాటపడుతున్నాడు.

ఈ గంధర్వుడు రావటంవల్ల, దీవికి మేలు జరిగేమాటెలా ఉన్నా, తమ ప్రేమాయణానికి అడ్డుతగిలినందుకు అతడ్ని మనసులోనే తిట్టుకోసాగాడు శరవేగం.

"ఏం ఇక్కడ కూర్చున్నావ్? పిట్టల్ని కొట్టటానికా?" వెనకవైపునుంచి చక్రేణుడు అడిగాడు.

"ఓ! నువ్వా? నన్ను వెదుక్కుంటూ వచ్చావేం? ఏమిటో సంగతి?" శరవేగం ఈసడించాడు.

"నువ్వు నాకు బద్ధశత్రువువి కనుక!"

"నేను నీకేం ద్రోహం చేశానూ?"

"నాదనుకున్న జియ్యాను మాయజేసి నీ వలలో వేసుకున్నావ్! నాకు రావలసిన నాయకత్వం పదవికి నీవు అర్రులుజాస్తున్నావ్!"

"జియ్యాలాంటి అందగత్తె నీలాంటి వికారినీ, అవిటివాడ్నీ ఎలా చేసుకుంటుందనుకున్నావ్? అందచందాల్లో,

రూపసౌందర్యాల్లో నేనే ఆమెకు తగినవాడ్ని!'' శరవేగం దూకుడుగా చెప్పాడు.

"అయితే ఆమెకోసం మనలో ఒకరం మరొకర్ని చంపుకోవాల్సి వస్తుందన్నమాట!'' చక్రేణుడు ఇన్నాళ్లూ తన మనసులో అణచివుంచిన నగ్నసత్యాన్ని వెలికి గ్రక్కేశాడు.

"నేను నిన్ను చంపను!''

"అయితే నేనే చంపుతాను నిన్ను!''

శరవేగం అదోలా నవ్వాడు. "శౌర్యంలోనూ, పరాక్రమంలోనూ నీవు నాకు సాటివాడవు కావు! సమఉజ్జీ అయినవాళ్ళతో నే ఈ శరవేగం యుద్ధం చేస్తాడు!''

"నీ కండకావరం అంతవరకూ వచ్చిందన్నమాట. అయితే కాచుకో! ఇప్పుడే నిన్ను చంపుతాను!'' అంటూ బొడ్లోంచి కత్తితీసి శరవేగంమీదకు వచ్చాడు చక్రేణుడు.

శరవేగం కదల్లేదు, మెదల్లేదు. "చూద్దాం అదీను!'' అన్నాడు కూర్చున్న చోటునుంచి నింపాదిగా.

అతడి స్థైర్యాన్ని చూసి చక్రేణుడే ఆశ్చర్యపోయాడు. ఎదురుతిరిగి పోరాడినా ఆశ్చర్యంలేదు అనుకున్న చక్రేణుడు, శరవేగం మౌనంగా ఉండటాన్ని చూసి మళ్ళీ వెనక్కు తగ్గాడు.

"ఎందుకింత శ్రమపడతావ్! జియ్యా, దీవి నాయకత్వం! ఈ రెంటిలో మనం చెరొకటి పంచుకుందాం! జియ్యా నాది! నాయకత్వం నీది! సరేనా?'' శరవేగం మళ్ళీ అడిగాడు.

"నీ కపట నాటకాలు నా దగ్గర కాదు శరవేగం! జియ్యాని చేజిక్కించుకున్నాక, నాయకత్వాన్ని కబళిస్తావ్! నీవి పాము నాలుకలు!''

"అయితే ఏం చెయ్యమంటావు నన్ను? జియ్యా మన సుని నీ వైపు మళ్ళించుకో! ఆమె మనస్ఫూర్తిగా నిన్ను అంగీకరించిన రోజున, ఆమె నీదవుతుంది. మీ ఇద్దరి మార్గానికి అడ్డురాను నేను!" శరవేగం ఉపాయం చెప్పాడు.

"నీవు బ్రతికుండగా జియ్యా నన్ను అంగీకరించదు. అందుకే నిన్ను నా మార్గంనుంచి శాశ్వతంగా తొలగిస్తాను. ఈ భూమ్మీద నాలుగు కాలాలపాటు బ్రతకాలని ఉంటే, ఈ దీవినుంచి పారిపో!" చక్రేణుడు హెచ్చరికగా అన్నాడు. ఆ తర్వాత వడివడిగా అక్కడ్నుంచి కదలి పోయాడు.

9

గంధర్వుడు నిద్రలేచాడని తెలియగానే మంత్రవేత్త, ఆటవికుల నాయకుడూ అతడ్ని కలుసుకునేందుకు వెళ్లారు.

మంచంమీది పరుపుపై కాలుమీద కాలు వేసుకొని కూర్చున్నాడు మైత్రా. అతడికి నమస్కరించి ఒక ప్రక్కగా నిలబడ్డారు ఇద్దరూ.

ఆటవిక యువతి మైత్రా కాళ్ళదగ్గర కూర్చుని పాదాలు వత్తుతోంది. ఆమె ముఖం దించుకునే ఉంది, అవమానభారంతో.

నీతిగా బ్రతికే తనను గంధర్వుడు యథేచ్ఛగా అనుభవించాడు. ఇక అతడికి విసుగు కలగగానే తనను వెళ్ళగొట్టేస్తాడు. ఈ దీవిలో ఏ యువకుడూ తనను వివాహమాడేందుకు అంగీకరించడు. తను జీవించి మాత్రం ఉపయోగం ఏమిటి?

"నాకు ఈ రోజు ఆహారంగా రెండు కోళ్ళను వండించండి. తర్వాత ఈ చలిమిడి ముద్దలాంటి యువతి నా

కోద్దు. చలాకీగా ఉండే మరో యువతిని పంపండి. ఇక మీరు వెళ్ళవచ్చు!'' అన్నాడు మైత్రా దర్పంగా.

ఇద్దరూ తలలూపి బయటకు వచ్చారు. ఊరంతా గాలించి మరో యువతిని గంధర్వుడిని సంతోషపెట్టటానికి పంపారు.

మొదటి యువతి పులిబోనులోంచి బయటకు వచ్చిన దానిలా ఇంటికేసి పరుగెత్తింది. తల్లి ఒడిలో తలదాచుకుని భోరున ఏడ్చింది.

శరవేగం ఆమెను పిలిచాడు. అక్కడే ఉన్న యువతి తల్లిదండ్రుల వంక చూస్తూ, ''నే నీమెతో ఒక రహస్యం మాట్లాడాలి! మీరు కాసేపు బయటకు వెళ్ళండి!'' అన్నాడు.

యువతి తల్లిదండ్రులు బయటకు వెళ్ళిపోయారు.

''నీతో అతడెలా ప్రవర్తించాడు? దేవుడి ప్రత్యేకత ఏమైనా కనుపించిందా? లేక మామూలు మనిషిలానే ప్రవర్తించాడా?''

ఆ యువతి ఒక్క క్షణం సందేహించింది. భయంగా అతడిని చూసింది.

''నీకేం భయం లేదు. అతడు దేవుడు కాదని నిరూపించేందుకు ఏవైనా ఆధారాలు దొరుకుతాయేమో అని వెదుకుతున్నాను. నీవు తెలిసిన సత్యాన్ని దాచకుండా చెప్పు. లేకపోతే ఆ మోసగాడు నిన్ను చేసినట్టే, ఈ దీవిలోని మిగతా యువతుల్ని బలవంతంగా అనుభవించ గలడు. దాన్ని నివారించాలనే నా తాపత్రయం!'' శర వేగం ఆమెకు నచ్చచెప్పాడు.

చివరి మాటకు ఆ యువతి చలించిపోయింది. తను

ఎటూ పాడయిపోయింది. కనీసం ఇతర యువతులనన్నా రక్షించగలిగితే బాగుండును అనుకుంది.

“గంధర్వుడు నాతో గడిపేటప్పుడు తన చర్మాన్ని ఉడుపులు విప్పినట్టుగా విప్పి, ప్రక్కనే ఉంచేవాడు. తలకున్న శిరస్త్రాణాన్ని గూడ తీసేసేవాడు! అతడి ప్రవర్తన సామాన్య మానవుడిలానే ఉంది.” యువతి బెదురుతూనే చెప్పింది.

“మంచిది! నేనీ విషయం అడిగినట్టూ, నీవు నాకు ఈ సమాచారం చెప్పిన సంగతే మరచిపో! ఇక వెళ్ళు!” అన్నాడు శరవేగం.

10

నాయకుడూ, మంత్రవేత్తా ఆకాశంకేసి చూస్తున్నారు. ఎక్కడా మబ్బుతునక లేకుండా, ఆకాశం నిర్మలంగా ఉంది. ఎండవేడి నిప్పులు చెరుగుతున్నది.

“వానలు లేక పైర్లు ఎండిపోయేలా ఉన్నాయ్. ఇంకా వారంవరకూ వాన పడకపోతే త్రాగేందుకు నీళ్ళు గూడా ఉండవ్!” నాయకుడు విచారంగా చెప్పాడు.

“అంతదాకా ఎందుకు? రేపే ‘సర్పనృత్యం’కై ఏర్పాట్లు చేద్దాం!” మంత్రవేత్త సమాధానం పలికాడు.

“అంతకన్నా గత్యంతరం లేదు!” అంటూ చుట్టూ ఉన్న పరివారంవంక చూశాడు ఆటవికుల నాయకుడు.

వాళ్ళంతా తలో దిక్కు పరుగెత్తారు. కొండగుట్టలూ, పుట్టలూ, కలుగులూ వెదికి రకరకాల పాముల్ని పట్టుకొచ్చారు. అందుకోసం బుట్టల్లాంటివాటిని ఉపయోగించే ఆచారం లేదు వాళ్ళకు. పాము తోకబుచ్చుకుని తలక్రిందులుగా వ్రేలాడదీస్తూ తీసుకువస్తారు. మరో చేతిలో గరుడ

ఈకతో పాము తల పైకెత్తకుండానూ, తమను కరిచేం దుకు యత్నించకుండానూ దాన్ని అదిలిస్తుంటారు.

ఆటవికులు తెచ్చిన పాముల్లో కాళింగసర్పాలూ, పచ్చటి నీటిపాములూ, కట్లపాములూ, ఆఖరుకు త్రాచు పాములు సైతం ఉన్నాయ్. వాటికి కోరలు పీకేసే ఆచారం వాళ్ళకు ఏనాడూ లేదు. అవి వానదేవుడికి చుట్టా లనీ, సర్పనృత్యం చేస్తే వాన తప్పకుండా పడుతుందనీ అక్కడి ఆటవికుల విశ్వాసం.

సేకరించుకువచ్చిన సర్పాలనన్నిటినీ ఒక ఇంట్లో బంధించారు. మంత్రవేత్త చుట్టూ అన్ని వేపులా గీతలు గీసి అవి పారిపోకుండా కట్టుబడేశాడు.

స్త్రీలందరూ నృత్యవాటికను శుభ్రంగా చిమ్మి, నీళ్ళు జల్లి చదునుచేశారు. నాయకుడూ, మంత్రవేత్తా, గంధ ర్వుడూ కూర్చునేందుకు ఎత్తయిన బండల్ని పేర్చారు.

మంత్రవేత్త నృత్యవాటికకు నాలుగువైపులా ఇసుకను చల్లి ఏవో మంత్రాలు చదివాడు. పాములు ఇసుకను దాటిపోలేకుండా మంత్రకట్టు కట్టాడని ఆటవికుల అభి ప్రాయం.

ఆటవిక యువకులు ఒళ్ళంతా రంగు పూసుకుంటారు. ఆ తర్వాత తలా ఒక సర్పాన్ని తీసుకొని నృత్యంచేస్తారు.

పామును తలక్రిందులుగా వ్రేలాడదీసి, దాని తోకను పెదాల మధ్య ఇరికించుకుంటారు. పాము క్రిందకు వ్రేలా డేలా కొద్దిగా ముందుకు వంగుతారు. రెండు చేతుల్లోనూ గరుడపక్షి ఈకల్ని పట్టుకుని పాము తలవైపే దృష్టి ఉంచి, అది తమను కరిచే పరిస్థితి రాకుండా, ఈకలతో దాన్ని అదిలిస్తూ, భీకరంగా మ్రోగే తప్పెట్లకు లయగా

చిందులు త్రొక్కుతూ, వలయాకారంగా తిరుగుతుంటారు. ఇదే సర్పనృత్యం.

నృత్యవాటిక తయారయింది. ఆటవిక యువకులు పాముల్ని తేవటానికి ఉద్యుక్తులయారు.

అందులో చారకుడనే యువకుడ్ని ఇవతలకు పిలిచాడు శరవేగం.

"ఈ రోజు నేను గంధర్వుడి ప్రక్కనే కూర్చుంటాను" అన్నాడు శరవేగం.

"అతడు గంధర్వుడు కాదన్నావే?"

"ఆ విషయం నీ ద్వారానే ఇవాళ అటో, ఇటో తేలిపోవాలి!" శరవేగం రహస్యం చెప్పేవాడిలా పలికాడు.

"అదెలాగ?" చారకుడు ఆశ్చర్యాన్ని ప్రకటించాడు.

"వలయాకారంలో తిరిగేటప్పుడు నీవు గంధర్వుడి సమీపంలోకి రాగానే, నీ నోట్లోంచి పాముని క్రిందకు జారవిడువు అతడి పాదాలమీద పడేలాగ. అతడు దాన్ని చూసి బెదిరితే అతడు కపటవేషం వేశాడన్నది ఋజువై పోగలదు!"

"అమ్మయ్యో! అతడికి కోపం వచ్చి, వజ్రాయుధంతో నన్ను చంపేస్తేనో?"

"నేను అతడి ప్రక్కనే ఉంటాను గదా? పొరబాటున పాము జారిందని సర్ది చెబుతాను సరా!"

"నీవు చెప్పినట్టే చేస్తాను. నాకేం మాట రాకుండా చూసే బాధ్యత నీది!" చారకుడు తలెగరేస్తూ వెళ్ళిపోయాడు.

11

ఒక ప్రక్క నాయకుడూ, మరో ప్రక్క మంత్రవేత్తా వెంటరాగా గంధర్వుడు తన బుల్లెట్ ప్రూఫ్ డ్రెస్‌లోనే

వచ్చాడు. అతడి నడుముకి సైలెన్సర్ అందరికీ కనుపించేలా ఉంచుకున్నాడు. శిరస్త్రాణం మాత్రం ధరించలేదు. దాని అవసరం అంతగా లేదనుకున్నాడు గంధర్వుడి పాత్రలో ఉన్న మైత్రా.

ఇక్కడ తనకు ఏ లోటూ లేకుండా జరిగిపోతున్నది. అందరూ తనని దేవుడిలా కొలుస్తున్నారు. తన మాట వేదవాక్కులా ఆచరిస్తున్నారు. కడుపునిండా తిండీ, కోరిన స్త్రీ కౌగిలీ, కలకాలం అక్కడే ఉండిపోవాలనిపిస్తున్నది మైత్రాకు అప్పుడప్పుడు.

రాతి ఆసనంమీద కూర్చున్నాడు మైత్రా. తన ప్రక్కనే శరవేగం కూర్చోవటం అతడికి ఆశ్చర్యాన్ని కలిగించింది.

"నీవూ యువకుడివే కదా? నీవు నృత్యంలో పాల్గొనవా?" అని అడిగాడు గంధర్వుడు.

"మీకు తెలిసే ఉంటుంది. ఈ దీవిలో ప్రజలు కొలిచే దేవుళ్ళంటే నాకు నమ్మకం లేదు. అందుకే దేవతా ప్రార్థనల్లో, కొలువుల్లో నన్ను పాల్గొననివ్వరు." శరవేగం సంశయిస్తూ చెప్పాడు. "అంతేకాక దేవుడిలో నమ్మకం లేనివాళ్ళనే పాములు కరుస్తాయట! వానకోసం ఈ నృత్యం జరుగుతోంది. అందులో నేను పాల్గొంటే, దేవతలకు అనుగ్రహం కలగదు. అందువలన వర్షం రాకుండా ఆగిపోతుంది. దీవిలో కాటకం ఏర్పడుతుంది."

గంధర్వుడు ఒక్క క్షణం అతడి కళ్ళల్లోకి తీక్షణంగా చూశాడు. శరవేగం చూపుల్లో తుష్కారభావం గోచరిస్తున్నది. చూపులతోనే అతడ్ని అంచనా వేశాడు గంధర్వుడు.

ఇంచుమించు శరవేగం గూడా తనంత ఎత్తూ, లావూ ఉన్నాడు. కాకపోతే మోటుగా ఉన్నాడు.

అనేకమంది ఆటవికులు తప్పెట్లతో వచ్చి నిలిచారు. ఇద్దరు వ్యక్తులు పిల్లనగ్రోవి నోటిదగ్గర పెట్టుకున్నారు. అవి పిడుగురాలిన చెట్టునుంచి తయారుచేయబడినవని చెప్పాడు మంత్రవేత్త.

చెవులు చిల్లులుపడేలా మ్రోగుతున్నాయ్ తప్పెట్లు. సర్పనృత్యంలో పాల్గొనేవారు ఒంటినిండా పాము ఆకృతులను చిత్రించుకున్నారు. కాళ్ళకు గజ్జెలు కట్టుకున్నారు. ఆ గజ్జెలు మ్రోగుతుంటే, చిటపట వాన చినుకుల ధ్వని వస్తోంది.

మంత్రవేత్త ఒక్కొక్కని దగ్గరకూ వచ్చి ఆతడి నోరు తెరచి పెదాల మధ్య పాము తోకను ఉంచాడు. వాళ్ళు వాటిని పెదాలతో నొక్కిపట్టారు. అలా అందరికీ తలా ఒక పాముని పంచాడు.

సర్పనృత్యం మొదలయింది. నృత్యం చేస్తూన్నవాళ్లు అడుగులు వేస్తూనే, తమ చేతిలోని గరుడపక్షి ఈకలతో పాము తలల దగ్గర విసురుతున్నారు. తప్పెట్ల ధ్వనికే పాములన్నీ భయంతో బిక్కచచ్చిపోతయ్. గరుడపక్షి ఈకలు చూసేసరికి వాటికి అసలే దిక్కుతోచదు. ఆ రకంగా పాములు తమను కాటు వేయడానికి వీల్లేకుండా వాటిని అదుపులో ఉంచుతారు ఆటవికులు.

డప్పుల మ్రోత, శరీరం గగుర్పొడిచేలా, భయం కలిగించే సర్పాలూ, విచిత్ర ఆకారాల్లో ఆటవికులు, వాళ్ళ పాదాల చప్పుడికి నేల అదరటం ఇవన్నీ చూస్తుంటే చూపరులంతా మంత్రం వేసినట్టుగా స్థాణువుల్లా నిలబడి పోయారు.

అలా మూడు దఫాలు నృత్యం సాగింది. నాలుగో దఫాలో ఒక ఆటవికుడు తన ప్రియురాలి వేపు చూస్తూ ఒక్క క్షణం పాముని ఏమారాడు. అది వెంటనే అతడ్ని కాటు వేసింది. అతడి నోటి పట్టు సడలింది. పాము నేలకు జారి జరజర ప్రాకుతూ పోతోంది.

పాము కాటు వల్ల గంట్ల పడిన చోట నుంచి బొట్లు బొట్లుగా రక్తం స్రవించింది. అయినా ఎవరూ హాహా కారాలు చేయలేదు. గందరగోళం పడలేదు. నృత్యం అంతకన్నా ఆగలేదు.

మంత్రవేత్త వచ్చి పాముని పట్టుకున్నాడు మళ్ళీ. గాయ పడిన ఆటవికుడు నోరు తెరిచాడు. అతడి పెదాల మధ్య పాముని ఉంచాడు మంత్రవేత్త. నెత్తురు కారుతున్నా, ఏమీ జరగనట్టే అతడు నృత్యంలో లీనమై పోయాడు, ఆ ఆటవికుడు. భగవంతుడిపై సంపూర్ణ విశ్వాసం ఉంటే, పాముకాటు కూడా తమనేం చేయదని వాళ్ళ విశ్వాసం.

ఒక్కోసారి తమ ప్రియురాలికి తన ప్రగాఢ ప్రేమను వ్యక్తం చేయడానికి గూడ ఆటవికులు అలా చేస్తుంటా రని గంధర్వుడికి వివరించాడు మంత్రవేత్త. ఆమె ప్రేమ కోసం తను పాముకాటుని గూడ లెక్కచేయను, అని బుజావు చేయడానికే నట అది!

సర్ప నృత్యం అయిపోవచ్చింది. ఆఖరు దఫా నృత్యం అది! శరవేగం కళ్ళతోటే చారుకుడికి సంజ్ఞ చేశాడు. పాదాలతో నేలను తట్టుతూ, లయగా అడుగులు వేస్తూ న్నాడు అతడు. గంధర్వుడి ముందుకు రాగానే అందరూ అతడివైపు తిరిగి అభివాదం చేస్తున్నట్లుగా, పాముని అలానే ఉంచుకుని, మరికొద్దిగా ముందుకు వంగుతున్నారు. తర్వాత మళ్ళీ నృత్యం లయలో పడుతున్నారు.

చారుకుడు అభివందనం చేస్తున్నట్టుగా గంధర్వుడి ముందర కొద్దిగా వంగాడు. అలా వంగటంలో అతడి నోట్లోంచి పాము జారి క్రింద పడింది. అది సరిగ్గా అతడి పాదాల ముందర పడింది.

ఆ సంఘటనకు గంధర్వుడి కిరుప్రక్కలా కూర్చున్న నాయకుడుగానీ, మంత్రవేత్తగానీ జంకలేదు. గంధర్వుడు మాత్రం ఉలిక్కిపడి కాళ్ళు వెనక్కి లాక్కున్నాడు. జేబులోంచి రివాల్వర్‌ని తీసి పాముని కాల్చి వేద్దామనుకున్నాడు. అంతలో అతడికి గుర్తుకు వచ్చింది. తన శరీరానికున్న ప్రత్యేకమైన డ్రెస్‌వలన, పాము కరిచినా తనకేమీ కాదని! దాంతో కూర్చున్న చోటు నుంచి కదలకుండా అలానే ఉండిపోయాడు.

మంత్రవేత్త లేచాడు. గరుడపక్షి ఈకను చూపుతూ, పాముని అదిలించాడు. దాని తోకను దొరకబుచ్చుకుని మళ్ళీ చారుకుని నోట్లో ఉంచాడు. గంధర్వుడు కోపగించి, ఏదైనా శిక్ష వేస్తాడేమో అని భయపడుతున్న చారుకుడు బ్రతుకుజీవుడా అంటూ నృత్యంలో లీనమై ముందుకు జరిగి పోయాడు.

సరిగా అదే సమయానికి మైత్రా దృష్టి స్త్రీల వరుసలో చాటుగా కూర్చున్న జియ్యామీద పడింది. ఆమె అందం అతడిలో రాక్షసప్రవృత్తిని లేపింది. తను దీవిలో దిగిన రోజునే ఆమెమీద కన్నేశాడు. కానీ ఆమె నాయకుడి కుమార్తె అని తెలిశాక కొంచెం నిదానించాడు. ముందే ఆమెను వాంఛిస్తే కథ అడ్డం తిరగొచ్చు.

అందుకని మిగతా యువతులు కొందరి వంతు అవంగానే, ఆమెకోసం కబురుచేయాలి. అప్పటికి ఆటవికులంతా

తన పద్ధతికి అలవాటుపడి ఉంటారు. ఎలాంటి గొడవా చేయకుండా నాయకుడి కుమార్తెను శోభనం పెళ్ళి కుమార్తెలా ముస్తాబుచేసి తన దగ్గరకు పంపుతారు.

మిగతా ఆటవికుల గుంపులోకి చూశాడు మైత్రా. అందరి దృష్టీ సర్పనృత్యంమీదే ఉంది. శరవేగం చూపులు మాత్రం మాటిమాటికీ జియ్యామీదే నిలుస్తుండటాన్ని మైత్రా గమనించాడు.

శరవేగంవంక అసూయగానూ, జియ్యావంక ఆశగానూ చూస్తూన్న చక్రేణుడు కూడ గంధర్వుడి దృష్టిలో పడ్డాడు.

సర్పనృత్యం అయిపోయింది. స్త్రీలు ముంతల్లో పాలు తెచ్చి, మట్టిప్రమిదల్లో పోసి నేలమీదుంచారు. పాముల్ని వదిలేయించగానే, అవన్నీ అలిసిపోయి ఉన్న కారణాన, ఆవురావురుమంటూ పాల మూకుళ్ళ దగ్గరకు పోటీపడి పరుగులు దీసినయ్. పాలు గటగట త్రాగినయ్.

ఈ వింతచర్యలన్నిటినీ మందహాసంతో విచిత్రంగా చూస్తున్నాడు మైత్రా. ఎక్కడా కనీ వినీ ఎరుగనీ ఈ సర్పనృత్యం అతడికి విభ్రాంతిని కలిగిస్తోంది.

ఆటవిక యువకులు పాముల్ని తిరిగీ తీసుక వెళ్ళి పుట్టల దగ్గరా, గుట్టల్లోనూ వదిలేసి వచ్చారు.

అందరూ గంధర్వుడి చుట్టూ చేరారు.

"ఓ దేవదేవా! మా కొలుపులకు వానదేవుడు సంతో షించాడా? మా మీద అతడికి దయ గలిగిందా? త్వరలో వర్షం కురిపిస్తాడా?" మంత్రవేత్త అర్థిస్తున్నట్టుగా అడిగాడు.

"మీరు దేవలోకవాసులు గదా! మీ దేవతల ఆలోచన లన్నీ మీకు ఇక్కడున్నాగానీ తెలుస్తాయి గదా!" నాయ

కుడు గంధర్వుడి ప్రతిభను గుర్తు చేశాడు.

"అవునవును! ఎందుకు తెలీవు!" అంటూ తలూపాడు, గంధర్వుడు.

అతడి ముఖం మీద చిఱునవ్వు విరిసింది. "మీ పూజకు దేవతలు ప్రీతి చెందారు. వర్షం కొద్ది రోజుల్లో పడి తీరుతుంది!" అన్నాడు పెద్ద యోగీశ్వరుడిలా.

ఆ తర్వాత మళ్ళీ ఆకాశంవంక చూశాడు గంధర్వుడు. ఆకాశంలో నల్లమబ్బు కాదుగదా, తెల్లమబ్బు తునక గూడా లేదు. మరి వర్షం ఎప్పటికి రాను? తన మాట పొల్లుపోతే తన గతి ఏమవుతుందో?

గంధర్వుడు తిరిగీ తన మందిరానికి చేరుకున్నాడు. సుష్టుగా తిని, తనను సుఖపెట్టటానికి ప్రత్యేకించబడిన యువతి కౌగిలిలోకి ఒరిగిపోయాడు.

12

ఆ రోజు వేడుకలలో ఆటవికులందరూ బాగా అలిసి పోయారు. అందుకని రాత్రయేసరికి అందరూ గాఢనిద్రలో మునిగిపోయారు. రోజూకన్న దీవి సద్దుమణిగింది—

మంత్రాల చెట్టు చాటున శరవేగం, జియ్యా తప్పించి.

మంత్రవేత్తకు మాత్రం నిద్రపట్టలేదు. తన మంత్ర దండం చేతబట్టుకుని రచ్చబండమీదే కూర్చున్నాడు ఆకాశంలోని నక్షత్రాల్ని లెక్కిస్తున్నవాడిలా.

అర్ధరాత్రి కావస్తుండంగా ఝంఝామారుతంగా గాలి వీయసాగింది. ముత్యాల ముగ్గులు తీర్చినట్టుగా నక్షత్రాలతో మెరుస్తున్న ఆకాశాన్ని కారుమబ్బులు ఆక్రమించినయ్. పెద్ద పెట్టున ఉరుములతో, కళ్లు మిరుమిట్లు గొలిపే మెరుపులతో వర్షం ప్రారంభమయింది.

వర్షంలో తడుస్తూ, ఏవేవో మంత్రాలు వల్లిస్తూ, అలానే కూర్చుండిపోయాడు మంత్రవేత్త.

ఆ రాత్రి మొదలైన వాన, వరుసగా రెండు రోజులూ కుంభవృష్టి కురిసింది. దీవిలో ఆనకట్ట పైభాగంమీదనుంచి నీళ్ళు పొంగి పొర్లసాగాయి. చెరువులూ, బావులూ నిండి పోయాయి. గట్టునే ఉండి చేయి జాపితేనే అందు తున్నయ్ నీళ్ళు.

ఆటవికుల ఆనందానికి అంతులేదు. గత అయిదేళ్ళలో ఎరగనంత వాన పడింది.

ఇంత పెద్ద పెట్టున వాన పడటం గంధర్వుడి దయ వలననే అని ఆటవికులు నమ్మారు. ఫలాలు, తేనె మొదలైన కానుకలతో అతడి దర్శనానికి గుంపులుగుంపులుగా వచ్చారు. మరికొందరు తమ కుమార్తెల్ని సైతం వెంట బెట్టుకుని వచ్చారు, గంధర్వుడ్ని తృప్తిపరచేందుకు.

గంధర్వుడిపై ఆటవికుల్లో మరింత విశ్వాసం పెరగటంతో శరవేగం పని మరీ ఇరకాటాన పడిపోయింది. గంధర్వుడ్ని ఏమాత్రం నిరసించినా, తనను ఆటవికులు నిలువునా చర్మం వలిచేటంత ఉద్రిక్తులుగా ఉన్నారు.

ఈ దీవిలోని ఆటవికులంతా సముద్రంలోకి దూకి చావనీయ్ గాక! తనకేం విచారం ఉండదు. కానీ గంధర్వుడి చేతిలో జియ్యా మలినమవటాన్ని మాత్రం తను జీవించి ఉండగా సహించలేడు, అనుకున్నాడు శరవేగం వేడి నిట్టూర్పులు విడుస్తూ.

అందుకే నిర్ణీతసమయాల్లో తప్ప ఇల్లు వదలి రావద్దని జియ్యాను అర్థించాడు శరవేగం. అలాగైనా ఆమె గంధర్వుడి దృష్టిలో పడకుండా ఉంటుందని అతడి అభిప్రాయం.

కానీ జియ్యా గంధర్వుడి మనసులో ఏనాటినుంచో కల్లోలం రేపుతున్నదని అతడికి తెలియదు.

13

చక్రేణుడు చెట్టుక్రింద కూర్చున్నాడు ఏకాకిగా. అంబుతో నేలమీద పిచ్చిగీతలు గీస్తున్నాడు. గంధర్వుడి ప్రాపకం సంపాదించి, అటు నాయకత్వాన్నీ, ఇటు జియ్యానీ దక్కించుకోవాలనుకున్నాడు. కానీ రోజులు దొర్లిపోతున్నాయేగానీ, గంధర్వుడి దృష్టిలో పడలేదు తను. ఎప్పుడూ ఆయన వెంట నాయకుడూ, మంత్రవేత్తా అంటిపెట్టుకుని ఉంటారు. ఇక తను ఏకాంతంగా ఆయన్ని కలుసుకునే అవకాశం ఎక్కడుంది?

ఆటవిక యువకుడు పరుగెత్తుకుంటూ వచ్చాడు.

"నిన్ను గంధర్వుడు రమ్మంటున్నాడు!" అని చెప్పాడు రొప్పుకుంటూ.

చక్రేణుడు ఆశ్చర్యపోయాడు. వెదకబోయిన తీగ కాలికి తగిలినట్టయింది. ఉన్నత శిఖరాల్ని ఎక్కినంతగా సంబరపడ్డాడు. అయినా తన సంబరాన్ని వెలిబుచ్చకుండా, విచారంగా చూశాడు.

"ఎందుకు? నేనేం తప్పు చేయలేదే?" అమాయకంగా అడిగాడు.

"అదేమో నాకు తెలియదు. ఉన్నపళాన నిన్ను పిలుచుకు రమ్మని ఉత్తరవు!"

అతడ్ని అనుసరించాడు చక్రేణుడు.

ఆటవిక యువతి ఒక మూలగా కూర్చుని ఉంది, చక్రేణుడు లోపలకు అడుగుపెట్టేసరికి. తెల్లని స్ఫటికం లాంటి ఉల్లిపొర చర్మంతో గంధర్వుడు ఇంకా అందంగా

కనుపించాడు అతడి కళ్ళకు. పరుపుమీద కాలుమీద కాలేసుకుని తనకోసమే ఎదురుచూస్తున్నాడు గంధర్వుడు.

చక్రేణుడు సాష్టాంగపడి నమస్కారం చేశాడు. తర్వాత వినయంగా చేతులు కట్టుకుని ఒక ప్రక్కగా నిలబడ్డాడు.

"దేవతల అభిప్రాయం ప్రకారం నీవే ఈ దీవికి నాయకుడివవుతావ్! కానీ నీకీ దీవి విషయాలే పట్టనట్టుగా తిరుగుతావేం?"

గంధర్వుడి మాటలకు చక్రేణుడు తబ్బిబ్బయిపోయాడు.

"ఏం చెప్పను స్వామీ! నా మనసుని ఒక యువతి ఆకట్టుకుంది. ఆ యువతిని మరో ద్రోహి వశం చేసుకున్నాడు. ఆమె దక్కలేదన్న విచారంతో నాయక పదవిపై వ్యామోహం గూడా తగ్గిపోయింది. ఇవన్నీ మీకు తెలుసుననుకుంటాను. కానీ నా బాధను వివరించుకున్నాను. ఆ తర్వాత తమ అనుగ్రహం!"

"ఎవరా యువతి? ఆమెను ఆకట్టుకుని నీకు ద్రోహం చేసినవాడెవడు?" గంధర్వుడు కోపంగా చూశాడు.

"మా నాయకుడి కుమార్తె జియ్యా, స్వామీ! ఆమెను తనవైపు మరల్చుకున్నాడు శరవేగంగాడు!"

"ఇదిగో! చిన్న నాయకా! నేను నీకు హామీ ఇస్తున్నాను. జియ్యా నీది. ఇందుకెవరన్నా అడ్డువస్తే, వాడ్ని నా వజ్రాయుధానికి బలిపెడతాను సరా!"

"తమని యావజ్జీవితం నా ఇలవేల్పుగా కొలుచునుంటాను!" అంటూ చక్రేణుడు మోకాళ్ళమీద కూర్చుని గంధర్వుడి పాదాలను కళ్ళకద్దుకున్నాడు.

"అయితే ముందుగా నీవొక పని చేయాల్సివుంటుంది. ఈ యువతిని పంపేయి. నీవే స్వయంగా వెళ్ళి జియ్యాను

నా మందిరానికి తీసుకురా! మూడు రాత్రుల్లో ఆమె మన సుని నీ మీదకు మళ్ళిస్తాను. ఆ తర్వాత శాశ్వతంగా జియ్యా నీది. దీవి నాయకత్వం నీది!'' అంటూ గంధర్వుడు సునిశితంగా చక్రేణుడివంక చూశాడు, జియ్యాను తన కప్పజెప్పేందుకు అతడేమైనా అభ్యతరం చెబుతాడేమోనని.

కానీ చక్రేణుడు ఇది తనకు దొరికిన మహాదవకాశం క్రింద భావించాడు.

"తమ ఆజ్ఞను ఇప్పుడే నెరవేరుస్తాను!'' అంటూ అక్కడున్న ఆటవిక యువతిని వెంటబెట్టుకుని బయటకు నడిచాడు.

చక్రేణుడు నేరుగా నాయకుడివద్దకు వెళ్ళాడు. గంధర్వుడి ఆజ్ఞను వినిపించాడు. ఆ మాటలకు ఎవరూ ఆశ్చర్య పడలేదు. గంధర్వుడి మాటను కాదనగల ధైర్యం ఎవరికీ లేదు.

నాయకుడి కుమార్తె జియ్యా సైతం మారుమాటాడలేదు. గంధర్వుడి ఆచారానికి ఆటవికులంతా అలవాటు పడిపోయారు. పైగా గంధర్వుడి అనుగ్రహంకోసం ఎదురుచూస్తున్నారు చాలామంది కన్నెలు.

14

శరవేగం తన మిత్రుడితో దీవిలోని అడవుల్లోకి వెళ్ళాడు. వెదురుబొంగు నొకదాన్ని విరగదీసి దానికి ఏదో పసరు పూశాడు. దాంతో వెదురుబద్ద మంచి టెంక్షన్‌లోకి వచ్చింది. అడవిపిల్లి నారితో వెదురుబద్దను బలంగా వంచి విల్లుని తయారుచేశాడు. ఆ విల్లు అతడికన్నా ఎత్తుగా ఉంది.

తరువాత అడివి అంతా శోధించి బాణాలకు సరిపోయే సన్నని గుండ్రటి కర్రల్ని సేకరించాడు. ఎండుపుల్లలతో నిప్పు రాజేశాడు. ఆ మంటలో ఇనుప ములుకుల్ని కాల్చి, సాగదీసి మాంచి వాడిగా ఉండేలా తయారుచేశాడు. ఆ ములుకుల్ని బాణాలకు గుచ్చాడు.

మిత్రులిద్దరూ ఆరుబయలులోకి వచ్చారు. మిత్రుడు తన చేతిలోని ఈటెను తన బలమంతా ఉపయోగించి గాలి లోకి విసిరాడు.

వాళ్ళ ఎదుట జువ్విచెట్టు ఒకటి ఉంది. ఈటె చెట్టు మీదుగా ఎగిరి చాలా దూరాన పడింది.

శరవేగం తను తయారుజేసిన వింటిని సారించి బాణం వదిలాడు. అది కూడా చెట్టుని దాటుకుని వెళ్ళిపోయింది. ఆ బాణాన్ని వెతుక్కుంటూ వెళ్ళారు మిత్రులిద్దరూ. ముందుగా ఈటె వాళ్ళకు దొరికింది. ఈటె ప్రయాణించిన దూరానికి రెట్టింపు దూరంలో బాణం దొరికింది.

శరవేగం తృప్తిగా చిరునవ్వు నవ్వాడు. మిత్రుడు అడవిలోకి వేలుపెట్టి చూపించాడు. దూరంగా లేళ్ళమంద పోతున్నది. లేడికి మనిషి వాసన తగిలితే చాలు, శర వేగంతో అందకుండా పారిపోతుంది.

శరవేగం మళ్ళీ తన బాణానికి పని చెప్పాడు. రివ్వున దూసుకువస్తున్న బాణం ధ్వనికి లేళ్ళమంద పరుగుతీసింది. ఒక లేడి నేల కూలింది.

శరవేగం, అతడి మిత్రుడూ ఇద్దరూ పరుగుదీశారు. లేడి శరీరంమీద బాణం లేదు. అతడు విడిచిన బాణం లేడి కడుపులోంచి దూసుకుపోయి అవతలెక్కడో పడింది.

శరవేగం బాణం అంచుకున్న లేడి రక్తాన్ని చూసి గర్వపడ్డాడు.

"ఓ బాణమా! నీవు గురితప్పకుండా పోవాలి ఈసారి! గురి తప్పిందో నా ప్రాణాలే పోతయ్!" అని బాణాన్ని ముద్దుపెట్టుకున్నాడు శరవేగం.

అతడి మిత్రుడు శరవేగం చర్యలకు అర్థం బోధపడక వింతగా చూస్తున్నాడు.

మరో బలమైన వెదురు కర్రకు లేడిని వేలాడగట్టుకుని, కర్రను చెరొక వైపూ భుజాన మోస్తూ, తమ గూడెం వైపుగా నడిచారు ఇద్దరూ.

లేడిని చూస్తూనే ఆటవికులు నోరు చప్పరించసాగారు.

"శరవేగం ఇంట్లో ఇవాళ మాంఛి విందు అన్నమాట!" అనుకోసాగారు.

కొందరు మాత్రం శరవేగం చేతిలో ఉన్న కొత్త విల్లుని అసూయగా చూశారు.

"ఈ లేడిని గంధర్వుడి గారికి వండి పంపితేనో!" మంత్రవేత్త సూచించాడు. అందరూ అతడ్నే బలపరిచారు.

శరవేగం దృష్టి గంధర్వుడి మందిరంవైపు మరలింది.

జియ్యా వెంటరాగా చక్రేణుడు మందిరంవైపుగా వెళ్తున్నాడు. క్షణంలో పరిస్థితి అవగాహన అయింది శరవేగానికి.

15

"జియ్యా! ఆగు! ఎక్కడికి?" అంటూ ముందుకు పరుగెత్తాడు శరవేగం.

చక్రేణుడూ, జియ్యా ఆగిపోయారు స్థాణువుల్లా.

ఆటవికులంతా ఏం జరుగుతుందో అన్న ఆదుర్దాతో మందిరం చుట్టూ చేరారు.

ఠీవిగా మెట్లు దిగుతున్నాడు మైత్రా. జేబుల్లో చేతులు పెట్టుకుని, శరవేగం వంక క్రూరంగా చూశాడు. జియ్యా వైపు ఆకలిగా చూశాడు. చక్రేణుడి వంక హామీ ఇస్తున్నట్టుగా చూశాడు.

"జియ్యా! మెట్లెక్కి లోపలకు వెళ్ళు!" శాసిస్తున్నట్టుగా కంచు కంఠంతో పలికాడు మైత్రా.

జియ్యా మొదటి మెట్టు ఎక్కింది.

"జియ్యా! ఆగు! ఎక్కడికి! ఈ శరవేగం బ్రతికుండగా, నీపై ఎవరూ అధికారం చెలాయించలేరు!" శరవేగం ధైర్యం చూసి ఆటవికులే అబ్బురపడ్డారు.

జియ్యా ఆగిపోయి, వెనక్కి చూసింది. "నా కోసం నీ ప్రాణాల్ని బలి పెట్టుకోకు శరవేగం!" దిగులుగా అంది.

"నీవు వెళ్ళటానికి వీల్లేదు. అంతే కాదు! ఈ నాటి నుంచీ ఈ కాముకుని పశువాంఛను తీర్చేందుకు ఏ యువతిని వెళ్ళనీయరాదు" గంధర్వుడి వంక చూస్తూ ఆవేశంగా అన్నాడు శరవేగం.

"ఎంతమాట! సాక్షాత్తూ దేవుడ్ని పట్టుకుని ఇంతేసి మాటలంటావా? నీకు చావు తథ్యం. జియ్యా ఆ దేవుడ్ని తృప్తి పరచి పవిత్రతను సంపాదించుకోవటం కోసమే వెళ్తోంది," చక్రేణుడు మధ్యలో కలుగజేసుకున్నాడు.

చక్రేణుడ్ని పురుగుని విదిలించినట్టుగా విదిలించి పారేశాడు శరవేగం.

"పోయే కాలం దాపురించిన వాళ్ళు దేవుడి మీదే కత్తి గడతారు. అయినా ఎందుకో నిన్ను చంప బుద్ధి

కావటం లేదు నాకు!" తన చేతిలోని సైలెన్సర్ అటూ ఇటూ సుతారంగా త్రిప్పుతూ అన్నాడు.

"చేతులు రాక కాదు. చేతకాక! మా దీవికి శనిలా నీవు దాపురించావు. ఏవో నూతన ప్రక్రియల ద్వారా మమ్మల్ని మాయ జేసి దేవుడ్నని చెప్పుకుంటున్నావ్!" శరవేగం ఆవేశంగా పలికాడు. "మా బాణాలు నిన్నేం చేయలేకపోయానని గర్విస్తున్నావేమో! ఈ విల్లు ధాటికి నిలు చూద్దాం నీ బలం ఏ పాటిదో?" సవాలు చేశాడు శరవేగం.

మైత్రా వికటంగా నవ్వాడు. "నీ వెధవ బాణాలు దేవుడ్ని ఏం చేయగలవని?"

"దేవుడి జోలికి పోలేక పోవచ్చు. కానీ మనుష్యుల్నయితే చీల్చి చెండాడతయ్. ధైర్యముంటే నిలబడు నాతో ధాటిగా!"

"ఎంత పొగరు!" అంటూ పళ్ళు కొరుకుతూ తన వజ్రాయుధాన్ని అతడికి గురిపెట్టాడు.

"చంపు నన్ను! నాతో పోటీకి నిలువలేక, నన్ను చంపావని మా ఆటవికులు అప్పటికన్నా గ్రహిస్తారు!" అన్నాడు శరవేగం.

గంధర్వుడు కళ్ళు చికిలించి చూశాడు. శరవేగం మాటల్లో దాగి వున్న నిజాన్ని గ్రహించాడు.

"సరే! నీ బాణాల్ని పరీక్షించుకో!" అంటూ గంధర్వుడు నిటారుగా నిలబడ్డాడు.

తన శరీరాన్ని బాణాలు ఛేదించలేని అత్యాధునిక తొడుగుని వేసుకుని ఉన్నాడు.

శరవేగం, గంధర్వుడి వంక చూశాడు. అతడి నెత్తికి శిరస్త్రాణం లేదు. దేవతా వస్త్రాలు తొడుక్కుని వున్నాడు.

అతడికీ తనకూ మధ్య వేగాన్ని అంచెనా వేసు కున్నాడు. గంధర్వుడి శరీరానికున్న తోడుగు ఎంత దుర్భేద్యమైనదైనా, తన బాణం ఛేదించుకుపోగలదన్న ధీమా ఉంది. తను కొత్తగా నిర్మించిన ధనస్సు అంత తెంపరిమీద ఉంది. లేడి శరీరంలో తూటుపొడిచి, అవతలి వేపుకి దూసుకుపోయిన బాణాన్ని స్మరణకు తెచ్చు కున్నాడు శరవేగం.

చుట్టూ రెండు వైపులా చేరిన జనం వంక చూశాడు శరవేగం. నాయకుడూ, మంత్రవేత్తా, జియ్యా, అందరూ ఉన్నారు. మరో ప్రక్క చక్రేణుడు చేతిలో బల్లెంపుచ్చు కుని క్రూరంగా చూస్తూ నిలబడ్డాడు.

గంధర్వుడు తూష్ణీభావంతో చిరునవ్వు నవ్వుతు న్నాడు.

శరవేగం నారిని సవరించాడు. అంబుల పొదిలోంచి బాణాన్ని లాగి ధనస్సులో సంధించాడు.

"త్వరగా కానియ్!" అంటూ గంధర్వుడు తొందర చేశాడు.

విల్లుని పైకెత్తి, నారిని ఆకర్ణాంతం లాగాడు శరవేగం. ఊపిరి బిగబట్టాడు. గుండెల్లో వేలకొలది బాకాలు మ్రోగు తున్నయ్.

బాణం రివ్వున గాలిలో దూసుకుపోయింది. వేగంతో వెళ్ళి గంధర్వుడి కడుపులో తగిలింది. అందరూ ఆతృతగా చూస్తున్నారు. బాణం గంధర్వుడికి తగిలి, అతడి పాదం చెంతనే క్రింద పడిపోయింది.

జనం అందరూ గొల్లుమన్నారు. గంధర్వుడు సెగ్గి నందుకు కొందరు అరిస్తే, మరికొందరు శరవేగం దురదృష్టా నికి గేలిచేశారు.

అయితే శరవేగం ఇవేవీ ఆలోచించే స్థితిలో లేడు. అతడికీ, మృత్యువుకూ మధ్య చాలా కొద్ది క్షణాలే ఎడం ఉంది. ఈ కొద్ది క్షణాలే తనకు అపురూపమైనవి.

విజయగర్వంతో గంధర్వుడు అట్టహాసం చేస్తున్నాడు. అతడి చూపులు జియ్యా మీద కేంద్రీకరింపబడినై. చూపులతోనే ఆమెను తినేసేవాడిలా చూస్తున్నాడు.

రెప్పపాటులో కన్నుమూసి తెరిచేంతలో మెరుపులా పనిచేశాడు శరవేగం. అతడు తన అంబుల పొదిలోంచి మరో బాణాన్ని తీయటంగానీ, దాన్ని సంధించి వదలటం గానీ ఎవరూ గమనించలేదు.

శరవేగం విడిచిన రెండో బాణం అతడు నిర్ణయించుకున్న లక్ష్యానికి తగిలింది నూటిగా!

అనుకోని ఈ హఠాత్సంఘటనకు గంధర్వుడు గావుకేక పెట్టాడు. ఇనుపములుకు గల బాణం అతడి కంఠాన్ని ఛేదించుకుపోయింది. అతడి తల సగం తెగి, మొండెం నుంచి వ్రేలాడుతోంది రక్తం స్రవిస్తూ. ఎంతో భీభత్సంగా కనబడే ఆటవికులకు సైతం ఆ దృశ్యం చూస్తుంటే గుండె లవిసిపోయాయి. క్రిందపడి రక్తపు మడుగులో గిలగిల కొట్టుకుంటున్నాడు కొద్దిరోజులు గంధర్వుడుగా వెలిగి పోయిన మైత్రా.

ఆటవికుల నాయకుడు తన కత్తితో గంధర్వుడి కంఠాన్ని పూర్తిగా తెగనరికి, దాన్ని మొండేన్నుంచి పూర్తిగా వేరుచేశాడు.

శరవేగం పరుగెత్తుకుంటూ వెళ్ళి గంధర్వుడి మొండేని కున్న అద్భుత ఉడుపుల్ని లాగేశాడు. దాన్ని తను ధరించాడు.

"ఇప్పుడు మీ రెవరైనా నా శరీరంమీదకు బాణాలు వేసినా, అది ఈ విచిత్ర చర్మాన్ని ఛేదించలేవు. అలాగని నేనే గంధర్వుడినంటారా?" నోరు తెరుచుకుని విచిత్రంగా చూస్తున్న ప్రజల నుద్దేశించి పలికాడు శరవేగం.

"నీవు చెప్పిందీ నిజమే! కానీ ఈ మోసగాడు ఆకాశం నుంచి ఊడిపడటం, మండుతూన్న అగ్నిగోళంనుంచి క్రిందకు రావడం, మనిషిని గురిచూసి నిప్పులు కురిపించే ఆయుధాన్ని ప్రయోగించటంవలన అతడు మానవమాత్రుడు కాడని, దేవతామూర్తని నమ్మాం మనందరమూను!" అనునయంగా పలికాడు నాయకుడు.

అక్కడ జేరిన ప్రజలంతా ఏకకంఠంతో అరిచారు "శరవేగానికీ జై!" అంటూ.

నాయకుడు అతడి భుజం తట్టాడు ఆప్యాయంగా. "నీలో నాయకుడికుండవలసిన లక్షణాలన్నీ ఉన్నాయ్. నా తర్వాత ఈ దీవికి నిన్నే నాయకుడిగా అభిషేకిస్తున్నాను!" అన్నాడు.

మంత్రవేత్త ముందుకు వచ్చి ఏవో మంత్రాలు చదివాడు. శరవేగం తర్వాత నాయకుడుగా నిర్ణయం రూఢీ చేయబడింది.

"నీ ధైర్యసాహసాలకు నా బహుమానం ఇదుగో!" అంటూ జియ్యా చేతిని శరవేగం చేతిలో ఉంచాడు నాయకుడు. "వచ్చే పౌర్ణమి రోజే మీ కళ్యాణం జరుగుతుంది."

అందరూ మరోసారి జేజేలు పలికారు.

చనిపోయిన కపట గంధర్వ వేషధారి,' మైత్రా బుల్లెట్ ప్రూఫ్ డ్రెస్‌లోంచి సైలెన్సర్‌ని వెలికితీశాడు

శరవేగం. దాన్ని భూస్థాపితం చేశారు.

ఆ తర్వాత మరో జేబులో అపూర్వమైన వజ్రాలు దొరికాయి. ఎండలో అవి ధగధగాయమానంగా ప్రకాశిస్తున్నయ్. అవి వజ్రాలని తెలుసుకోలేదు ఆటవికులు, కానీ ఆ రాళ్ళు అపూర్వమైనవని మాత్రం గ్రహించారు.

అందరూ కలసి ఆలోచించి, ఆ అపురూపమైన రాళ్ళను దేవీ విగ్రహానికి అలంకరించాలని నిర్ణయించారు.

మహావీరుని విగ్రహంనుంచి తస్కరింపబడిన వజ్రాలు తిరిగీ మరో దేవతా విగ్రహాన్ని అలంకరించాయి.

—: ఐ పో యిం ది :—